విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య www.suryaa.news



ప్రభాత సూర్య PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక www.suryaa.news

హైదరాబాద్

15-12-2025

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 103

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# రెండో విడతలో రికార్డు ఓటింగ్




- తొలిదశతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగింది
- యాదాద్రి జిల్లాలో అత్యధికం, నిజామాబాద్ చివరిస్థానం
- ఏకగ్రీవాలు మినహా 7,745 పంచాయతీల్లో ఎన్నికలు పూర్తయ్యాయి
- మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా పాల్గొన్నారు
- ఈ నెల 17న చివరి దఫా పంచాయతీ ఎన్నికలు

రాష్ట్రంలో జరిగిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి విడతలో నమోదైన 84.28 శాతం పోలింగ్‌తో పోలిస్తే రెండో విడతలో 1.58 శాతం పెరిగి 85.86 శాతం ఓటింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలను మినహాయిస్తే, రెండు విడతల్లో కలిపి మొత్తం 7,745 గ్రామ పంచాయతీలకు ఎన్నికల ప్రక్రియ పూర్తైంది. మూడో విడతగా ఈ నెల 17న మరో 3,759 పంచాయతీలకు పోలింగ్

(మిగతా 2వ పేజీలో)

## ఆస్ట్రేలియా బీచ్‌లో ఉగ్ర ఘాతుకం

- యూదుల ఉత్సవం లక్ష్యంగా కాల్పులు..11 మంది మృతి
- 30 మందికి గాయాలు
- పోలీసుల కాల్పుల్లో ఓ దుండగుడి హతం
- మరొకడికి తీవ్ర గాయాలు
- యాంటీ సెమిటిజం అగ్నికి ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆజ్యం
- అల్బనీస్ సర్కారుపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆగ్రహం






## ఓట్ల దొంగ.. గద్దె దిగు...

- ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమం
- ఢిల్లీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ భారీ నిరసన సభ
- ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కైందని రాహుల్ ఆరోపణ
- "ఓట్ల దొంగ.. గద్దె దిగు" నినాదంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం
- సత్యంతోనే మోదీ ప్రభుత్వాన్ని తొలగిస్తామన్న రాహుల్ గాంధీ
- రాబోయే రాష్ట్రాల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' పేరిట భారీ నిరసన సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సోనియా గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు,



2లో

## త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన

- నెల రోజుల్లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- టెస్లాను హైదరాబాద్‌కు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం
- బీఆర్ఎస్ కథ ముగిసిపోయింది
- బీజేపీకి రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం ఎప్పుడూ లేదు
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

## ఢిల్లీలో 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నా

- బీజేపీ, ఈసీపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ప్రజాస్వామ్య రక్షణకే ఈ పోరాటం
- ఓటు హక్కును లాగేసే ప్రయత్నం జరుగుతోంది: సీఎం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో



## బావ చూపిన బాటలో..

- డ్రగ్ పెడ్లర్‌గా మారిపోయిన సమీప బంధువు
- పాలు, గ్రానైట్స్ వ్యాపారంలో విఫలం కావడంతో డ్రగ్స్ దందాలోకి
- ముగ్గురినీ అరెస్టు చేసిన హెచ్-న్యూ పోలీసులు



2లో



2లో

## ప్రశ్నించడానికి పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. ఎందుకు ప్రశ్నించడం లేదు!

- బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తీసుకుంటున్నారు
- రూ.5750 కోట్ల అప్పును బాండ్స్ అమ్మి తీసుకోబోతున్నారు
- సంక్షేమం కోసం అప్పు తీసుకుంటే రచ్చ చేశారు
- పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదు

# 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రచించిన 'ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్' పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ఎన్. అనురాధ 'విలీనం – విభజన' పేరుతో తెలుగులోకి అనువదించారు. ఈ పుస్తకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విలీనం నుంచి రెండు రాష్ట్రాలుగా విడిపోయే వరకు జరిగిన కీలక పరిణామాలను రచయిత పొందుపరిచారు. రెండు రాష్ట్రాలను పాలించిన 22 మంది ముఖ్యమంత్రుల పాలనా కాలంలోని విశేషాలను ఇందులో సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఈ పుస్తకం చరిత్ర పరిశోధకులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రశంసించారు. చారిత్రక అంశాలతో కూడిన ఇలాంటి పుస్తకాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. పుస్తకాన్ని చక్కగా తెలుగులోకి అనువదించిన అనురాధను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రచయిత వెంకట్రావు, అనువాదకురాలు అనురాధ పాల్గొన్నారు.

# ప్రశ్నించడానికి పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. ఎందుకు ప్రశ్నించడం లేదు!

జనసేన పార్టీ స్థాపించిందే ప్రశ్నించడానికి అని చెప్పిన పవన్ కళ్యాణ్.. డిప్యూటీ సీఎం అయ్యాక కూడా ప్రశ్నించకుండా ముసిముసి నవ్వులు నవ్వుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. గ్రామాల్లోకి వెళ్ళి చూడండని.. కూల్ డ్రింక్స్ ఎలా దొరుకుతాయో మందు అలానే దొరుకుతుందని ఎద్దేవా చేశారు. ఇంత మద్యం అమ్మిన మూడు శాతమే ఆదాయం ఎందుకు పెరిగిందని.. పది శాతం పెరగాల్సిన ఆదాయం మూడు శాతం ఎలా ఉంది.. ఎవరి చేతిలోకి ఆదాయం వెళ్తుందని ప్రశ్నించారు. మీరు చేస్తే సంపద సృష్టి అని.. మేము చేస్తే తప్పా అని బుగ్గన మండిపడ్డారు. 'బెవరేజస్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తీసుకుంటున్నారు. రూ.5750 కోట్ల అప్పును బాండ్స్ అమ్మి తీసుకోబోతున్నారు. మేము సంక్షేమం కోసం అప్పు తీసుకుంటే.. రచ్చ చేశారు. ఎన్నికల ముందు మా ప్రభుత్వంపై విచ్చలవిడిగా ప్రచారం చేశారు. అప్పు మీది ఖర్చు మాది అని నోటికి వచ్చింది రాశారు, మాట్లాడారు. మీరు చేస్తే సంపద సృష్టి, మేము చేస్తే తప్పా.. మీది ఒప్పు, మాది తప్పు అంటారా?. కనీసం ఎక్సైజ్ శాఖ ఇచ్చిన %+ూ% కనిపించడం లేదు. %+ూ% లేకుండా అప్పులు ఎలా తీకుంటున్నారు. భారత దేశ చరిత్రలో ఎప్పుడు ఇంత పెద్ద ఫ్రాడ్ చూడలేదు. స్పెషల్ మార్జిన్ గురించి మాట్లాడారు.. స్పెషల్ మార్జిన్ మీరు ఇవ్వలేదా. ఈ బాండ్స్ కు రూ.200 కోట్లు స్పెషల్ కమీషన్ ఇవ్వడంలేదా.. బయటకు వచ్చి చెప్పండి. అసెంబ్లీ సాక్షిగా చట్టం చేసి.. ప్రైవేటు వ్యక్తుల ఆదాయం తెచ్చి సంక్షేమం కోసం ఖర్చు చేశాం. ప్రైవేట్ వ్యక్తులకు పోయే పన్నును.. ప్రజల సంక్షేమం కోసం పెట్టాం. మీరు వైట్ పేపర్ అంటే ఇష్టం కదా.. మీరు తెచ్చిన అప్పు మీద వైట్ పేపర్ బయటపెట్టండి' అని బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశ్నించారు. '40 ఏళ్ల చరిత్ర.. డెబ్బై ఏళ్ల వయస్సు ఉన్న మీరు ఎందుకు ఫ్రాడ్ చేస్తున్నారు చెప్పండి. పార్టీ స్థాపించిందే ప్రశ్నించడానికి అని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ ఇప్పుడు ప్రశ్నించకుండా ముసిముసి నవ్వులు నవ్వుతారు. అమరావతి అని చెప్పి కిలోమీటర్కు అరవై కోట్ల కాంట్రాక్ట్స్ జరుగుతున్నాయి. అంత కష్టపడి పేద వాళ్ళ కోసం మెడికల్ కాలేజీలు కడితే.. పీపీపీ మోడల్లో ప్రైవేట్ కు కట్టబెడుతున్నారు.

# నేడు ఢిల్లీలో మంత్రి నారా లోకేశ్ పర్యటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ రోజు (సోమవారం) హస్తినలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో వేర్వేరుగా సమావేశం అవుతారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై వారిద్దరితో లోకేశ్ చర్చించనున్నారు. వీరితో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రోజు ఉదయం విజయవాడ నుంచి ఢిల్లీకి బయలుదేరనున్న లోకేశ్..కేంద్ర మంత్రులతో సమావేశాలు ముగిసిన వెంటనే నేరుగా విశాఖపట్నం వెళ్లనున్నారు. రేపు (మంగళవారం) విశాఖలో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. మరోవైపు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం ఈ నెల 19న ఢిల్లీలో పర్యటించనున్నారు. ఇందుకోసం ఆయన 18వ తేదీ సాయంత్రమే విజయవాడ నుంచి ఢిల్లీకి చేరుకుంటారు. తన పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల చివరి రోజైన డిసెంబర్ 19న చంద్రబాబు పర్యటన జరగనుండటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# రెండోవిడతలో రికార్డు ఓటింగ్



జరగనుంది. రెండో విడతలో 3,911 పంచాయతీలకు, 29,917 వార్డు సభ్య స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 54.40 లక్షల మంది ఓటర్లలో 46.70 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 91.72 శాతం పోలింగ్ నమోదుకాగా, ఖమ్మం జిల్లా 91.21 శాతంతో తర్వాతి స్థానంలో నిలిచింది. నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతంతో అత్యల్ప పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్ల పాల్గొనడం విశేషంగా కనిపించింది. పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం మహిళా ఓటర్లలో 23.93 లక్షల మంది ఓటు వేశారు. పలు జిల్లాల్లో మహిళలు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత లెక్కింపు ప్రారంభమైంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గతంతో పోలిస్తే తక్కువగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి అనంతరం గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌లను ఎన్నుకున్నారు. మొత్తంగా రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల సంఘం వెల్లడించింది.

# బావ చూపిన బాటలో..



హైదరాబాద్: నిరుద్యోగిగా మారిన బావమరిదిని డ్రగ్ పెడ్లర్‌గా మార్చాడో బావ. ఏపీలోని ప్రకాశం జిల్లా కేంద్రంగా ఎండీఎంఏ మాదకద్రవ్యాల దందా ప్రారంభించిన ఇతుగాడు హైదరాబాద్‌కు చెందిన ఇద్దరిని సబ్ పెడ్లర్స్‌గా మార్చుకున్నాడు. వీరితో కలిసి కొన్నాళ్లుగా వ్యవహారాలు నడుపుతున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్%-%న్యూ) అధికారులు ముగ్గురికీ చెక్ చెప్పారు. మాసబ్‌ట్యాంక్ పోలీసులతో కలిసి నిర్వహించిన ఆపరేషన్‌లో వీరిని అరెస్టు చేయడంతోపాటు 11 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదివారం వెల్లడించారు. ప్రకాశం జిల్లా పేర్నమిట్టకు చెందిన ఉప్పుటూరి కార్తీక్ ఆర్థిక ఇబ్బందులతో చదువు పూర్తి చేయలేకపోయాడు. సొంతూరిలో పాల కేంద్రం, గ్రానైట్స్ వ్యాపారం చేసినా సఫలీకృతం కాలేదు. దీంతో దురలవాట్లకు బానిసగా మారాడు. రూ.2 కోట్ల వరకు అప్పులు చేశాడు. నెల్లూరు నుంచి వచ్చి నేరేడ్‌మెట్‌లో స్థిరపడిన సీహెచ్ బాలాజీ ఇతడికి బావ అవుతాడు. 2022లో తండ్రి చనిపోవడంతో బాలాజీ డెయిరీ వ్యాపారాన్ని నిర్వహిస్తూ నెలకు రూ.22 వేల వరకు సంపాదిస్తున్నాడు. సిగరెట్‌తో మొదలుపెట్టి ఎండీఎంఏ వినియోగం వరకు వెళ్లిన ఇతగాడు ఆ డ్రగ్‌కు ఉన్న డిమాండ్‌ను కార్తీక్‌కు చెప్పాడు. దీంతో కార్తీక్ కూడా ఈ దందా ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. తొలినాళ్లలో బెంగళూరు వరకు వెళ్లి నైజీరియన్ల నుంచి ఈ డ్రగ్ ఖరీదు చేసి తెచ్చేవాడు. కొన్నాళ్లుగా నైజీరియన్లు నేరుగా ఇవ్వకుండా తమ ఏజెంట్ల ద్వారా పంపిస్తుండటంతో బెంగళూరుతోపాటు ఆదిలాబాద్‌కూ వెళ్లి తెముడం మొదలెట్టాడు. దీన్ని ఒక గ్రాము చొప్పున రీప్యాక్ చేసి ఎక్కువ ధరకు అమ్మేవాడు. ఇతడి నుంచి బాలాజీ కూడా క్రమం తప్పకుండా డ్రగ్ ఖరీదు చేసేవాడు. ఈ దందాలో దిగిన కార్తీక్ తన పేరును అలెక్స్‌గా మార్చుకున్నాడు. ఓ దశలో బాలాజీ ఇతడికి సబ్%-%పెడ్లర్‌గా మారిపోయాడు. బీటెక్ చదువుతున్న జీడిమెట్లకు చెందిన టి.దీపక్ పార్ట్‌టైమ్‌గా టెక్నికల్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇతడు కూడా ఎండీఎంఏ వినియోగం నుంచి విక్రేతగా మారాడు.

**డెడ్ డ్రాప్ విధానంలో సరఫరా...**

ఈ ముగ్గురూ తమ ఉనికి బయటపడకుండా ఎండీఎంఏను విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్, సోషల్‌మీడియా కస్టమర్లతో రేటు ఖరారు చేసుకుంటారు. ఆపై వారికి క్యూఆర్ కోడ్ పంపి డబ్బు బదిలీ చేయించుకుంటారు. ఆపై ఏదైనా ఓ ప్రాంతంలో డ్రగ్ పెట్టి దాని ఫొటోతోపాటు లొకేషన్‌ను వినియోగదారుడికి షేర్ చేస్తారు. మిగిలిన ఇద్దరూ అలెక్స్ నుంచే సరుకు తీసుకుని పరిచయస్తులైన కస్టమర్లకు అధిక ధరలకు అమ్ముతున్నారు. వీళ్లు ఒక్కో గ్రాము రూ.నాలుగు వేల నుంచి రూ.ఐదు వేలకు కొని... రూ.ఎనిమిది వేల నుంచి రూ.10 వేలకు విక్రయిస్తున్నారు. వీరి దందాపై సమాచారం అందుడంతో ఇన్‌స్పెక్టర్ ఎస్.బాలస్వామి నేతృత్వంలో ఎస్సై బి.మనోజ్‌కుమార్‌తో కూడిన బృందం మాసబ్‌ట్యాంక్‌లో వలపన్నింది. ఎండీఎంఏ సరఫరా చేయడానికి వచ్చిన అలెక్స్‌తోపాటు తీసుకోవడానికి వచ్చిన మిగిలిన ఇద్దరినీ పట్టుకుంది.

# ఆస్ట్రేలియా బీచ్‌లో ఉగ్ర ఘాతుకం



సిడ్నీ, డిసెంబర్ 14: ఆస్ట్రేలియాలో యూదుల హనుక్కా ఉత్సవంపై ఉగ్ర దాడి జరిగింది. క్రిస్మస్ సందర్భంగా రద్దీగా ఉండే సిడ్నీలోని బోండీ బీచ్ మార్కెట్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ పోలీసు అధికారి సహా 11 మంది మరణించగా, ఇద్దరు పోలీసులు సహా 30 మంది గాయపడ్డారు. బాధితుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. ఇది యూదుల లక్ష్యంగా జరిగిన దాడి అని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఉగ్ర దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల్లో ఒకడు నవీద్ అక్రమ్ అని పోలీసులు గుర్తించారు. ఇతను నైరుతి సిడ్నీలోని బోన్నీరిగ్‌లో నివసిస్తున్నట్లు తెలిపారు. కొన్ని నెలలుగా ప్రణాళిక రచించి, ఈ దాడికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాలల ఆట స్థలం వద్ద ఈ దాడి జరిగింది. పోలీసుల కాల్పుల్లో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. మరొక దుండగుడు తీవ్రంగా గాయపడ్డాడు. నిందితుల్లో ఒకరు పాక్ సంతతి వ్యక్తి అని సమాచారం. కనీసం మూడు తుపాకులతో కాల్పులు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నిండిన బెల్ట్‌లను ధరించినట్లు చెప్పారు. ఎన్ఎస్‌డబ్ల్యూ పోలీసులు, ఎమర్జెన్సీ సర్వీసెస్ హుటాహుటిన స్పందించాయి. హెలికాప్టర్లు, ఇంటెన్సివ్ కేర్ పారామెడిక్స్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్స్ సహా 26 యూనిట్లను మోహరించారు. బోండీ బీచ్‌కు ప్రతి రోజూ వేలాది మంది సందర్శకులు వస్తారు. 11 ఏళ్ల క్రితం ఓ దుండగుడు ఇక్కడ 18 మందిని నిర్బంధించాడు. ఉగ్రదాడి నుంచి ప్రముఖ మాజీ క్రికెటర్ మైకెల్ వాన్ తృటిలో తప్పించుకున్నారు. ఆస్ట్రేలియా బీచ్ దాడిని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు.

**హమాస్ దాడిలో తప్పించుకొని..సిడ్నీలో గాయపడి**

ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి నుంచి తప్పించుకున్న వ్యక్తి సిడ్నీ దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. ఇది రక్తపాతమని, ఏం జరుగుతున్నదో తెలియని పరిస్థితిలో, ప్రాణాల కోసం పరుగులు తీశామని ఆయన తెలిపారు. యాంటీ సెమిటిజంతో యూదులతో కలిసి పోరాడటం కోసం తాను రెండు వారాల క్రితమే ఆస్ట్రేలియాకు వచ్చానని చెప్పారు.

**ఆస్ట్రేలియా పీఎం దిగ్భ్రాంతి**

బోండీ బీచ్‌లో కాల్పుల ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఉగ్రవాద చర్య అని, హనూక్కా ఉత్సవాల తొలి రోజున ఆస్ట్రేలియన్ యూదులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటానికి పోలీసులు, ఎమర్జెన్సీ టీమ్స్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాధితులకు సంఘీభావం ప్రకటించారు. క్యాబినెట్ జాతీయ భద్రతా కమిటీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

# త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన

న్యూఢిల్లీ: త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ ప్రక్షాళన ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. శాఖలే మారుస్తారా? లేదంటే.. మంత్రులనే మారుస్తారా? అనే విషయంలో మాత్రం తనకు స్పష్టత లేదన్నారు. అయితే, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అధిష్టానం మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సిందనని చెప్పారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిటీలను నెలరోజుల్లో భర్తీ చేస్తామన్నారు. మంత్రివర్గం నుంచి పొన్నం ప్రభాకర్, సురేఖను తొలగిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని, వాళ్లిద్దరూ కాంగ్రెస్ నేతలే అని వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన 'ఓట్ చోర్%-%గద్దీ ఛోడ్'మహాధర్నాలో పాల్గొనేందుకు మహేశ్ గౌడ్ వచ్చారు. ఈసందర్భంగా ఆయన తెంగాణభవన్‌లో విలేకరులతో చిట్‌చాట్ చేశారు. 'తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు సమయంలోనే నన్ను మంత్రివర్గంలోకి ఆహ్వానించారు. స్వయంగా కేసీ వేణుగోపాల్ ప్రతిపాదన పెట్టారు. కానీ, నాకు మంత్రి పదవిపై మక్కువ లేదని చెప్పాను'అని అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రాజకీయ ప్రాధాన్యత ఉండొద్దనే ఉద్దేశంతోనే మంత్రులను స్టేజీ మీదకు ఆహ్వానించలేదు. అయితే, మంత్రులను కూడా వేదికపైకి పిలిస్తే బాగుండేది. కొందరు ఐఏఎస్ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రాహుల్ గాంధీ గ్లోబల్ సమ్మిట్‌కు కూడా వస్తే బాగుండేది. గ్లోబల్ సమ్మిట్ ప్రతిఏటా పెడితే ఎలా ఉంటుందనేది ఆలోచిస్తున్నాం. బీసీ ప్రైవేట్ బిల్లు పార్లమెంటులో పెడితే బాగుంటుందని రాహుల్ గాంధీకి చెప్పాం. డీసీసీ అధ్యక్షుల ఎంపిక పారదర్శకంగా జరిగింది. రంగారెడ్డి, సంగారెడ్డి డీసీసీ పదవులనూ తొలివిడతలోనే భర్తీ చేయాలి. కానీ, అక్కడ వచ్చిన దరఖాస్తులు, క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోలలేదు. అందుకే ఆ రెండింటిని పెండింగ్‌లో ఉంచాం.

బీఆర్ఎస్ కథ ముగిసిపోయింది. పదేళ్ల బీఆర్ఎస్ అవినీతిని కవిత దగ్గర నుంచి చూసింది కాబట్టే.. ఆమె మాటలను ప్రజలు అంగీకరిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో లేకుండా మనుగడ సాధించడం అంత సులభం కాదు. కేసీఆర్ ఇమేజ్ కేటీఆర్‌కు రాలేదు. హరీశ్‌రావు దెబ్బకొట్టడం ఖాయం. డబ్బులతో కేటీఆర్ సోషల్ మీడియాను మేనేజ్ చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏం జరుగుతుందో కేసీఆర్ ముందే ఊహించారు.. అందుకే ప్రచారానికి రాలేదు' బీజేపీకి అనుకూలమైన వాతావరణం తెలంగాణలో ఏమాత్రం లేదు. బీజేపీ అధిష్టానానికీ ఆ విషయం తెలుసు. బీజేపీకి 60%-%70 స్థానాల్లో కనీసం కేడరే లేదు. బీజేపీ ఎమ్మెల్యేలు పక్కచూపులు చూస్తు న్నారు. కానీ మేమే కొన్ని విలువలు పాటిస్తున్నాం. కాబట్టే.. అవకాశం ఇవ్వడం లేదు. మళ్లీ ప్రభుత్వం రావడం అనేది మాకు నల్లేరు మీద నడకే. రేవంత్ రెడ్డి విజనరీ ఉన్న లీడర్. ఫోర్త్ సిటీ పూర్తయితే దేశంలోని మరే నగరం హైదరాబాద్‌తో తట్టుకోలేదు. కంపెనీలకు అన్ని రకాలుగా అనుకూలమైన పాలసీలు రూపొందించాం. టెస్లాను హైదరాబాద్‌కు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం.

# ఓట్ల దొంగ.. గద్దె దిగు...

(మొదటి పేజీ తరువాయి)

వేలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కైందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. బీజేపీ కోసం పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఎన్నికల సంఘం బీజేపీ వైపు నిలబడింది. బీజేపీ ఎన్నికల సమయంలో రూ.10,000 పంపిణీ చేసినా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు. తాము సత్యం వైపు నిలబడి నరేంద్ర మోదీ–ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ధీమా వ్యక్తం చేశారు. "అధికారం ఉన్నవారినే ప్రపంచం గౌరవిస్తుందని, సత్యానికి విలువ లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ భావన. కానీ మా సిద్ధాంతం ప్రకారం సత్యమే అత్యంత ముఖ్యమైనది. ఆ సత్యంతోనే మేము మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుంచి తొలగిస్తాం" అని రాహుల్ ప్రతిజ్ఞ చేశారు. బీహార్‌లో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'తో ప్రారంభమైన 'ఓట్ల చోరీ' ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉద్ధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించగా, ఈసీ వాటిని నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2026లో అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.

## ఢిల్లీలో 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నా

జరిగిన ఈ భారీ నిరసన కార్యక్రమంలో ఆయన బీజేపీతో పాటు ఎన్నికల సంఘం (ఈసీ)పై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని లక్ష్యంగా చేసుకున్న రేవంత్ రెడ్డి, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదల ఓటు హక్కును హరించాలనే ప్రయత్నాలు గతంలో జరిగినట్టు గుర్తు చేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితరుల పోరాటాల వల్లే దేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు దక్కిందని చెప్పారు. ఇప్పుడు అదే ఆర్ఎస్ఎస్ ఆలోచనలతో ముందుకు సాగుతున్న బీజేపీ మళ్లీ ప్రజల ఓటు హక్కును లాగేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ఈ పోరాటం అత్యంత కీలకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మహా ధర్నాలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొనగా, రేవంత్ రెడ్డి ప్రసంగానికి వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నేతల నుంచి భారీ స్పందన లభించింది.




# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం యుకీ ఇండియన్ డాన్స్ కంపెనీ జపాన్ మరియు నృత్యమాల డాన్స్ అకాడమీ హైదరాబాద్ సంయుక్త నిర్వహణ లో శ్రీమతి సుధామాల జపాన్ ఆర్టిస్ట్ ఒడిసి మరియు హైదరాబాద్ కూచిపూడి ఆర్టిస్ట్ తో "సంపత్తి" ఉత్సవాన్ని నిర్వహించారు. కుమారి యుకీ సతో, కుమారి యుకాకో మాసే, కుమారి ఫుయుమి నరిట జపాన్ కళాకారులూ ఒడిసి నృత్య ప్రదర్శనలో మంగళాచారం, మేఘ్ పల్లవి, సఖి,మోక్షయ అంశాలను ప్రదర్శించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో వందేహం జగత్ వల్లభం, ఆనందామృతకర్షిణి, జటాధరా శంకర అంశాలను కుమారి మేఖల, యశస్వినీ, శృతీ, కావ్య చంద్రిక, వెన్నెల, నిహారిక, పవిత్ర, శ్రీ అనన్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి సుధామాల కళా కారులను సత్కరించారు. ఈరోజు మధ్య ఆసియా నుండి ఇరవై ఒకమంది విదేశీ పాత్రికేయులు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ శ్రీ వై. వెంకటేశ్వర్లు గారు డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యం లో శిల్పారామం కు విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా పబ్బా మల్లేష్ గుప్తా ఏకగ్రీవ ఎన్నిక....

**ఆర్యవైశ్యులు రాజికియాల్లోకి రావలి..ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధికి కృషి చేయాలి..పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ..**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐ వీ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమం చందానగర్ డివిజన్ క్రిస్టల్ గార్డెన్‌లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో IVF గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా పబ్బా మల్లేష్ గుప్తా జనరల్ సెక్రటరీ గా కైలాస్ శ్రీనివాస్ గుప్తా వర్కింగ్ ప్రెసిడెంట్ గంప సత్యనారాయణ ట్రేజర్ రాచురి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ఈ కార్యక్రమంలో మండల,డివిజన్, కల్చరల్ కమిటిలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ మాజీ పర్యాటక శాఖ (టూరిజం) చైర్మన్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై, నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం లో పాల్గొన్నారు.. పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ మాట్లాడుతూ ఐ.వి.ఎఫ్ సేవలు మరవలేనివని ప్రజలకు ఐ.వి.ఎఫ్ చేస్తున్న సేవలను కోనియాడరు..ఆర్యవైశ్యులు అందరు ఎకతాటి మిదికి రావాలని..క్రియాశీలక రాజికియాల్లో రాణించాలని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు మాట్లాడుతూ %×ఎఖీ% అనేది సమాజ సేవకు అంకితమైన సంస్థ అని కొనియాడారు. IVF ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పాటు అందించడం,తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తాన్ని అందించడం,ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుంది" అని వివరించారు..అలాగే,శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు మల్లేష్ గుప్తా చేపట్టిన ప్రతి కార్యక్రమం వేలాది మంది స్వచ్ఛందంగా ముందుకు రావడం ద్వారా విజయవంతమైందని అభినందించారు..శేరిలింగంపల్లి నియోజకవర్గ క్రియాశీలక రాజకీయాల్లోకి పబ్బా మల్లేష్ గుప్తా రావాలని పిలుపునిచ్చారు.రాబోయే గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ ఎన్నికల్లో కనీసం రెండు డివిజన్లను ఆర్యవైశ్యులకు కేటాయించేలా కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు..IVF గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఎన్నికైన పబ్బా మల్లేష్ గుప్తా గారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని కేటాయించిన IVF మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు."గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి,వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని" హామీ ఇచ్చారు..ఆర్యవైశ్యులు అంటే కేవలం వ్యాపారస్తులుగానే సమాజంలో గుర్తింపు ఉందని, అయితే వ్యాపారంతో పాటు రాజకీయాల్లో రాణించాలని ఆయన నొక్కి చెప్పారు. ఆర్యవైశ్య యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆర్యవైశ్యుల మెప్పు కోసం అన్ని పార్టీలు హామీలు ఇస్తున్నాయని,కానీ వాస్తవంలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు..రాబోయే గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు రెండు డివిజన్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో గజ్జల యోగానంద్ గారు,కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రఘునాథ్ రెడ్డి,గురు చరణ్ దుబే ఐ.వి.ఎఫ్ రాష్ట్ర,జిల్లాల డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# కరాటే పోటీలో సత్తా చాటిన కొండాపూర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థులు.....

**కొండాపూర్ ప్రభాత సూర్య ఆదివారం :** రోజు గోల్డాన్ డ్రాగన్ కరాటే అకాడమీ, ఫౌండర్ విక్కీ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలో కొండాపూర్ శ్రీనిధి పాఠశాల విద్యార్థుల కరాటే మాస్టర్ శ్రీధర్ శిక్షణలో 53 గురు పాల్గొని 18, బంగారు, 17సిల్వర్, 18 బ్రౌనజ్ మెడల్స్ తో పాటు టీం ఛాంపియన్ షిప్ ను సాధించారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి అరుణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా: మేదరి లక్ష్మి రమేష్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 14:** నర్సాపూర్ మండలం స్థానిక ఎన్నికల్లో భాగంగా చిన్న చింతకుంట సర్పంచ్ అభ్యర్థి మేదరి లక్ష్మి ఇంటింటి ప్రచారం చేస్తూ లేడీస్ పర్స్ పై ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా ఆమె ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తను గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరిస్తారని, ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తానని, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతానని, గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తానని, సీసీ రోడ్ల నిర్మాణం చేపడతానని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే లేడీస్ పర్సు పై ఓటేసి తనను గెలిపించవలసిందిగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.

# నూతన సర్పంచ్ కి సన్మానం

**చర్లపల్లి సర్పంచును సన్మానిస్తున్న వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ వెంకటరమణ.**



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** కొత్తకోట మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ సర్పంచ్ ఫలితం సాయంత్రం ఐదు గంటలకు వెలువడింది. వార్డుల కౌం టింగ్ అనంతరం సర్పంచ్ అభ్యర్థి కౌంటింగ్‌ను మొదలు పెట్టారు. సమీప అభ్యర్థిపై 637 ఓట్లతో విజయం సాదించింది. దీంతో గ్రామస్థులు సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సూది రెడ్డి శోభారాణితో పాటు ఆమె భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేఖర్ రెడ్డిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసినందుకే మరోసారి పట్టం కట్టారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చొరవతో గ్రామాన్ని మరింత అభివృద్ధికి ముందుకు తీసుకు వెళ్తారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామం అభివృద్ధి చేస్తాను: జనముల భాగ్యమ్మ



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 14 :** నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట స్థానిక ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జనముల భాగ్యమ్మ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయితే చిన్న చింతకుంట సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం చేస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, గ్రామంలో బోనాలు- బతుకమ్మ పండుగకు ఆర్థిక సాయం చేస్తానని, గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తానని, 57 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, గ్రామంలో మురికి కాలువల నిర్మాణం చేస్తానని, ఈనెల 17న జరగబోయే చిన్న చింతకుంట గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను సర్పంచిగా గెలిపించవలసిందిగా ఆమె ప్రజలకు వినతి చేశారు.



# అవకాశం ఇవ్వండి గ్రామం అభివృద్ధి చేస్తాను.....

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సార నిర్మల



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 14 :** నర్సాపూర్ మండలం రామచంద్రపురం స్థానిక ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సారా నిర్మల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయితే రామచంద్రపురం సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం చేస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, గ్రామంలో గ్రామంలో 57 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, గ్రామంలో మురికి కాలువల నిర్మాణం చేస్తానని, అలాగే గతంలో తన భర్త సర్పంచిగా చేసిన సందర్భంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశాడని ఆమె అన్నారు. తన భర్త చేసిన అభివృద్ధిని చూసి తను సర్పంచ గా గెలిపించాలని కోరారు. ఈనెల 17న జరగబోయే రామచంద్రపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను సర్పంచిగా గెలిపించవలసిందిగా ఆమె ప్రజలకు వినతి చేశారు.

# తొర్రూర్ డివిజన్ పేరును తొలగించి కోహెడ పేరును పెట్టాలి

## కోహెడ జాయింట్ యాక్షన్ కమిటీ



**తుర్కయంజాల్,డిసెంబర్ 14, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ సర్కిల్ కోహెడ గ్రామంలో కోహెడ జేఏసీ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కోహెడ ఈదమ్మ గుడి వద్ద నిర్వహించారు. కోహెడ జేఏసీ జాయింట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తుర్కయంజాల్ సర్కిల్ ను చార్మినార్ జోన్ లో కాకుండా ఎల్బీనగర్ జోన్ లో కలపాలి, అలాగే తొర్రూర్ డివిజన్ పేరును తొలగించి కోహెడ డివిజన్ గా మార్చాలి అన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, దాచేపల్లి అమర్నాథ్ గుప్తా, రాయబండి కృష్ణ చారి,కందాల బల్ దేవ్ రెడ్డి, బిందు రంగా రెడ్డి, బుర్ర రమేష్,బద్దం శివా రెడ్డి, పాతూరి రంగయ్య గౌడ్, సింగిరెడ్డి రాంరెడ్డి, బుడ్డ విజయ్ బాబు, కోలన్ రవీందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు,కుర్మ సంఘం సభ్యులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా....

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భరత్ కుమార్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 14:** నర్సాపూర్ మండలం జక్కపల్లి స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ కుమార్ జక్కపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఉంగరం గుర్తుపై ఓటేసి తనను సర్పంచ్ గా గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తన తల్లి రెండు పర్యాయంగా సర్పంచిగా పోటీచేసి ఉమ్మడి గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి పనులు నిర్వహించారని ఆయన తెలిపారు. అలాగే గత పర్యాయంలో తన తండ్రి సర్పంచ్ గా ఉండి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టారని, విద్యుత్ సమస్యలు పరిష్కరించారని, స్మశాన వాటిక ఏర్పాటు చేశారని, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారని, నాగులపల్లి నుండి జక్కపల్లి వరకు బీటి రోడ్డు మంజూరు చేయించి నిర్మాణం చేశారని భరత్ కుమార్ తెలిపారు. ఈనెల 17న జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయిస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతానని, సిసి రోడ్ల నిర్మాణం చేస్తానని ఆయన జక్కపల్లి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈనెల 17న జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటేసి తను సర్పంచ్ గా గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

# నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి






**10 సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారు...**

**అక్రమ సొమ్ము,అధర్మం వైపు రాజగోపాల్ రెడ్డి ఉండడు,నా అనుచరులు కూడా అక్రమం వైపు ఉండరు...**

**త్వరలో నియోజకవర్గంలో కంటి ఆసుపత్రి**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గొపాల్ రెడ్డి**

**చౌటుప్పల్.డిసెంబర్ 14. ప్రభాత సూర్య :** ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాల నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజక వర్గంలో మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో ఎవ్వరూ బాధపడవద్దని అమ్మ పేరు మీద పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలందరూ బాగుండాలనే ఉద్దేశంతో కంటి ఆపరేషన్లు చేయించామని గుర్తు చేశారు. మరికొన్ని రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి మద్దతుతో నూతన కంటి ఆసుపత్రిని కట్టిస్తామని తెలిపారు. ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండని కోరారు..10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని,బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. భూకబ్జాలకు పాల్పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ధర్మం వైపు ఉన్నారని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఉంటుందని కావున అన్ని గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో వారిని గెలిపించాలని కోరారు. నిజాయితీగా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని అక్రమ సొమ్ము, అధర్మం వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వుండడని,అతని అనుచరులు కూడా అక్రమం వైపు నిలబడరని అన్నారు. ప్రచారం చేయడానికి తమ గ్రామాలకు వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఆయా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ,మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్ అభ్యర్థులు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి





## ప్రభుత్వం నుండి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తాం.

## :ఆంజనేయులు గౌడ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 14:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడ్డి పద్మావతి అశోక్ గౌడ్ ను గెలిపించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ రెడ్డిపల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులను కార్యకర్తలను తన వెంట పెట్టుకొని రెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ్ముడు అశోక్ గౌడ్ తను అధికారంలో లేకున్నా గ్రామంలో అనేక రకాల స్వచ్ఛంద కార్యక్రమాలు చేశాడని, పద్మావతిని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు తీరుస్తామని, ప్రతి వీధిలో సిసి రోడ్లు వేయిస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని పేదలకు అందిస్తామని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేయిస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగ సమస్య పరిష్కరిస్తామని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే పద్మావతి అశోక్ గౌడ్ ను గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించలని కోరారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు నిర్వహిస్తానని, గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యలు తీరుస్తానని, మన గ్రామంలో జరగబోయే గ్రామదేవతల పండుగలకు విద్యుత్ సౌకర్యం, వివిధ రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని, బతుకమ్మ పండుగకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామంలో ఆడపిల్ల పుడితే ఆమె పేరున 5000 రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తానని తెలిపారు. గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం కాకుండా గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలకు అర్థమయ్యే విధంగా సమాచారం ఇస్తానని అశోక్ గౌడ్ తెలిపారు. ఈనెల 17న జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డిపల్లి గ్రామస్తులు ఉంగరం గుర్తుపై ఓటు వేసి తన భార్యను అత్యధిక మెజార్టీతో గ్రామ సర్పంచిగా గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

# కాలనీ సమస్యల పరిష్కారం కై నిత్య కృషివలుడు వెంకటేష్- రాపర్తి సురేష్ గౌడ్

## సురపల్లి వెంకటేష్ గెలుపుకు కృషి చేస్తాం- ఢిల్లీ వెంకట్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 14( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 4.వ వార్డు మెంబర్ గా సురపల్లి వెంకటేష్ ను గెలిపించుకుంటామని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్, ఢిల్లీ వెంకట్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా కాలనీ సమస్యల పరిష్కారం కై అనుక్షణం తపించే మనస్తత్వమని తెలిపారు. 4 వ వార్డు ఓటర్లు సేవకుడిగా పనిచేసే సూరపల్లి వెంకటేష్ ను గెలిపించాలని తెలిపారు.







# 200 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి

## ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి

## అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ శ్యామ్ గుంటి సూచన

**గండిపేట్ సూర్యా ప్రతినిధి:** పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిభీరాలు ఏర్పాటు చేసి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడమే చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ లక్ష్యమని అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ శ్యామ్ గుంటి అన్నారు.గత నెల 28 వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎర్రబోడ గ్రామంలో చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలురకాల వైద్య పరీక్షల తో పాటు కంటి పరీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ప్రారంభించారు.గత నెలలు కంటి పరీక్షలు చేయించుకున్న 200 మందికి వారికి ఆదివారం 14 వ తేదీన ఉచిత కంటి అద్దాలను శ్యామ్ గుంటి,ముఖ్య ఆహ్వానితులుగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం శ్యామ్ గుంటి మాట్లాడుతూ. ప్రజలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్త పడాలన్నారు. ఉచితంగా కంటి అద్దాలు అందుకున్న వారు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంటిశ్యామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రగడంపల్లి శ్రవణ్, భరత్ రెడ్డి, మహేందర్,ఆ సంస్థ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల విజయలక్ష్మి గెలుపుకై స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఎన్నికల ప్రచారం

## గ్రామాన్ని అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని 4 వ వార్డులో ప్రచారం నిర్వహించారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ని గెలిపించాలని 4 వ వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్ గెలిపించాలని ప్రజలకు తెలిపారు

# మిత్ర పక్షాల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి గెలుపు ఖాయం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14( ప్రభాత సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే సర్పంచ్ గా అవకాశం కల్పించాలని సి పి ఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం గ్రామం లో ని 12 వ వార్డులో ప్రచారం నిర్వహించి మిత్రపక్షల అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేవారిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దుల మురళీ ధర్ యాదవ్, ఉప్పల శ్రీనివాస్, మారగోని శంకర్ గౌడ్ మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ఉప్పల విజయలక్ష్మి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





## రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి.!

## ఉప్పల విజయలక్ష్మిని గెలిపిస్తేనే గ్రామ అభివృద్ధి - రాపర్తి సురేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 14( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని, 4, 5వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, ప్రజా సేవకుడు నిత్యం ప్రజా శ్రేయస్సు కోరే నాయకునికి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధికై ఎన్నో సేవ చేసి నేడు సర్పంచి అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజల పైన ఉంది అని అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు



# కొత్తగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా గ్రామ సర్పంచ్ గా గెలిపించండి

## సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెర్కుపల్లి బీరయ్య

## బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని, సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెర్కుపల్లి బీరయ్య, అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, కొత్తగూడెం గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి చెర్కుపల్లి బీరయ్య మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని, సీసీ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటన్నిటిని పరిష్కరించడానికి, కొత్తగూడెం గ్రామ ప్రజలందరూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొత్తగూడెం గ్రామ ప్రజలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, బిఆర్ఎస్ పార్టీల నాయకులు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు అభివృద్ధి

## కొత్తకోట కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పెచ్చన్నగారి భాస్కర్ రెడ్డి



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం చర్లపల్లి గ్రామపంచాయతీలో ఆదివారం జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన శోభారాణి, టిఆర్ఎస్ మద్దతుదారుపై 437 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ పోరులో బీ అర్ ఎస్ మద్దతుదారు ఓటమి పాలవ్వగా,కాంగ్రెస్ అభ్యర్థి శోభారాణి గెలుపుతో కార్యకర్తలు, నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ గ్రామంలో సంబరాలు నిర్వహించారు. అనంతరం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పెచ్చన్నగారి భాస్కర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శోభారాణి శేఖర్ రెడ్డి ని చర్లపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకే ఇచ్చి శాలువా తో సన్మానం చేశారు .వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం పార్టీ శ్రేణుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు అభివృద్ధి అవుతున్నాయని అన్నారు.సర్పంచ్ శోభారాణి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అలాగే గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు అర్.రఘునాథ్ రెడ్డి.కొత్తకోట ఏ. ఎల్లా రెడ్డి తదితరులు ఉన్నారు



## ఉంగరం గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అన్నం మల్లేష్**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 14( ప్రభాత సూర్య ):** గడప గడపకు ప్రచారం నిర్వహించి, ఉంగరం గుర్తుపై ఓటు వేసి, నన్ను గెలిపించినట్లయితే, మల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో , ఉన్నటువంటి, సమస్యలన్నిటిని పరిష్కరిస్తానాని, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు, బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అన్నం మల్లేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, మల్లారెడ్డిగూడెం గ్రామంలో గడప, గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలన్నిటిని, పరిష్కరిస్తా సర్పంచ్ గా, గెలిపించాలని ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది: కవిత

- ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని కవిత ఆరోపణ
- హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ
- జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్



తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట-ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

## తెలంగాణ రెండో విడత పంచాయతీ ఎన్నికలు... ఈసారి కూడా కాంగ్రెస్ దే జోరు

**తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఓట్ల లెక్కింపు**

తెలంగాణలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. తొలి విడతలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, రెండో విడతలోనూ తన ఆధిపత్యాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తోంది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ మద్దతు పొందిన అభ్యర్థులు భారీ ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు.రాష్ట్రంలోని 193 మండలాల పరిధిలో 3,911 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు, 29,917 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరిగాయి. ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. సాయంత్రం 8గంటల వరకు అందిన సమాచారం ప్రకారం, కాంగ్రెస్ మద్దతుదారులు 1,728 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. బీఆర్ఎస్ మద్దతు పొందిన అభ్యర్థులు 912 స్థానాల్లో గెలుపొందారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థులు సుమారు 201 స్థానాల్లో, ఇతరులు, స్వతంత్రులు 484 స్థానాల్లో గెలుపొందారు. ఈ ఫలితాల సరళిని బట్టి గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంటోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## స్థానిక ఎన్నికల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే
# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**మూడో విడత ప్రచారంలోవనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**పెబ్బేరు డిసెంబర్ 14 ప్రభాత సూర్య:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం శ్రీరంగాపురం మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మీ గ్రామ సర్పంచ్ గా గెలిస్తే గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలతో అభివృద్ధి చెందుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.3 విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గం లోని శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాలో, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారానికి గ్రామాలలో అపూర్వస్పందన లభించింది.రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు.గ్రామాలు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయని రాబోయే మరో మూడు సంవత్సరాలతోపాటు వచ్చే పది సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులపై వేసి గెలిపించాలని అన్నారు.కొంతమంది మోసపూరితంగా ఓటు వేయించుకొని గ్రామాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు ఆలోచించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి సర్పంచ్ లుగా గెలిపించాలని ఆయన సూచించారు.గ్రామ సర్పంచ్లతోపాటు వార్డు నెంబర్లను కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులకు మీ అమూల్యమైన ఓటు వేయవలసిన అవసరం ఉందని అన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలనీ అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ ఓటును వృధాగా ఇతర పార్టీలకు వేస్తే ప్రయోజనం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, పెప్పేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు శ్రీహరి రాజు,రంజిత్, దయాకర్ రెడ్డి,సత్యం,షకీల్,సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్, రాములు యాదవ్, పెబ్బేరు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మీ ఇంటి పంచాయితీలో నన్నెందుకు లాగుతారు?: కవితపై జగ్గారెడ్డి ఆగ్రహం

- **హరీశ్ రావుతో విభేదాలంటూ కవిత తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న జగ్గారెడ్డి**
- **వైఎస్సార్ ఆహ్వానం మేరకే కాంగ్రెస్‌లో చేరానని వెల్లడి**
- **తన అసహనానికి కారణం మే నెలలో బయటపెడతానన్న జగ్గారెడ్డి**





టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తీవ్రస్థాయిలో స్పందించారు. మంత్రి హరీశ్ రావు మీద కోపంతోనే తాను కాంగ్రెస్‌లో చేరానంటూ కవిత సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, తాను పార్టీ మారడానికి గల కారణాలను వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆహ్వానం మేరకే తాను, తన భార్య నిర్మల కాంగ్రెస్ పార్టీలో చేరామని జగ్గారెడ్డి తెలిపారు. "అప్పట్లో సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో నా దూకుడు చూసి, నా రాజకీయం నచ్చిన వైఎస్సార్.. మిత్రుడు జెట్టి కుసుమ్‌కుమార్ ద్వారా కబురు పంపారు. కాంగ్రెస్‌లోకి వస్తే సంగారెడ్డికి ఐఐటీ, పటాన్‌చెరు-సంగారెడ్డికి నాలుగు లేన్ల హైవే ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీతోనే నేను పార్టీ మారాను. అంతే తప్ప, హరీశ్ రావుపై కోపంతో కాదు" అని ఆయన వివరించారు. ఆ సమయంలో కవితకు రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియవని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ కూతురు కాబట్టి ఆమె లీడర్ అయ్యారని, తాను మాత్రం స్వయంగా ఎదిగానని అన్నారు. "మీ ఇంటి పంచాయతీలో నన్ను ఎందుకు ఇరికిస్తారు?" అని కవితను ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు, హరీశ్ రావుకు మధ్య రాజకీయ పోరాటం ఎప్పుడూ ఉంటుందని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని అన్నారు.ఈ మధ్య తాను కొంత డిస్టర్బ్‌గా ఉన్నానని జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కొందరు జగ్గారెడ్డి సీఎం అవుతాడని అంటే చిరాకు వస్తోంది. అందుకే నా ఫొటోలు కాకుండా కేవలం రాహుల్ గాంధీ ఫొటో మాత్రమే పెట్టాలని చెప్పాను. నా ఈ అసహనానికి కారణమైన వారి గురించి మే నెలలో వెల్లడిస్తాను. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేది లేదు" అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ పంచాయతీ పోరులో విషాదం...

- **పోలింగ్‌కు ముందే అభ్యర్థి మృతి, ఓటేశాక ఓటరు మరణం!**
- **తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో అపశ్రుతులు**
- **పోలింగ్‌కు ముందు గుండెపోటుతో సర్పంచ్ అభ్యర్థి మృతి**
- **ఓటు వేసిన అనంతరం కుప్పకూలి ఓటరు కన్నుమూత**
- **ఓటమి పాలవడంతో పంచిన డబ్బులు తిరిగి వసూలు చేసిన అభ్యర్థి**
- **ప్రత్యర్థి డబ్బులు పంచుతున్నారని సెల్ టవర్ ఎక్కి నిరసన**

తెలంగాణలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో పలు విషాద, వింత ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు ఓ సర్పంచ్ అభ్యర్థి మరణించగా, మరోచోట ఓటు వేసిన వెంటనే ఓ వృద్ధుడు కుప్పకూలి ప్రాణాలు విడిచాడు.వివరాల్లోకి వెళితే, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనసాగర్ గ్రామంలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డి. నాగరాజు, పోలింగ్‌కు ముందు మృతి చెందారు. ఎన్నికల ప్రచారంతో తీవ్ర ఒత్తిడికి గురైన ఆయన, శనివారం రాత్రి అస్వస్థతకు గురయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కన్నుమూశారు.ఇదే తరహాలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో మరో విషాదం జరిగింది. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి బయటకు వచ్చిన సోలిపేట బుచ్చయ్య (70) అనే వృద్ధుడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని కుమార్తె రాములమ్మ వెంకన్నగూడ గ్రామంలో వార్డు సభ్యురాలిగా పోటీలో ఉన్నారు.కాగా, ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్‌లో 193 మండలాల పరిధిలో 3,911 సర్పంచ్, 29,917 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 57.22 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.